Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, ఆగస్టు 26, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## శుభాంశుకు లక్నోలో అపూర్వ స్వాగతం

లక్నో: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగిడిన మొదటి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు సోమవారం లక్నోలో అపూర్వ స్వాగతం లభించింది. యాగ్జియం-4 మిషన్‌ను దిగ్విజయం ముగించుకుని ఇటీవల ఢిల్లీకి చేరుకున్న ఆయన..మొదటిసారిగా సొంతూరుకు చేరుకున్నారు.





విద్యార్థుల ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య: హరీష్



రాష్ట్రంలో 4రోజులపాటు వర్షాలు



ఉత్తమ టీచర్ మారం పవిత్ర

# ఓయూ పూర్వ వైభవానికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది

**ఓయూ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీ**

**వర్సిటీకి ఏమేమి కావాలో ప్రణాళిక తయారు చేయండి .. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ పెట్టండి**

**అన్ని సమస్యల పరిష్కారానికి జీవోలు జారీ చేయిస్తా .. ఓయూ, తెలంగాణ మధ్య విడదీయలేని సంబంధం ఉందన్న సీఎం**

**15 రోజుల్లో కోదండరాంను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తామని వెల్లడి.. 2 హాస్టళ్లు ప్రారంభించిన సీఎం, మరో 2 హాస్టళ్లకు శంకుస్థాపన**




హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల మాదిరి తీర్చిదిద్దుదామని అన్నారు. ఓయూను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ఆదేశించారు. ఓయూకు ఎంత ఇచ్చినా తక్కువేనంటూ, ఏమేమి కావాలో ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ ఏర్పాటు చేస్తే వస్తానని, అధ్యాపక ఉద్యోగాల సమస్యతో పాటు అన్ని సమస్యల పరిష్కారానికి అక్కడే వెంటనే జీవోలు జారీ చేయిస్తానని చెప్పారు. సోమవారం యూనివర్సిటీ క్యాంపస్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించిన పీజీ విద్యార్థుల దుందుభి, ఇంజనీరింగ్ విద్యార్థుల భీమా హాస్టల్ భవనాలను సీఎం ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించనున్న మరో రెండు హాస్టల్ భవనాలకు, రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించే డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూంలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో వీసీ ప్రొఫెసర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో 'తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక' అనే అంశంపై ప్రసంగించారు. ఓయూ విశిష్టతను, ఉద్యమాల చరిత్రను వివరించారు. తెలంగాణ ఉద్యమంలో

(మిగతా 2వ పేజీలో)



## రాహుల్‌ను మోడీ, రేవంత్ ముంచడం ఖాయం

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్ : బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఇ ద్దరూ కలిసి రాహుల్‌గాంధీకి పెద్ద షాక్ ఇవ్వ టం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జోస్యం చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సిఎం రేవంత్‌రెడ్డి కలిసి ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ (రేవంత్ రెడ్డి) ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సిఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని ధ్వజమెత్తారు. పేదల ఖాతా ల్లో రూ.15లక్షలు వేస్తామని మోడీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చే యలేదంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిజెపి సీనియర్ నాయకులు అలూరి విజయభారతి, ప లువురు బిజెపి నేతలు కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అధికార కాం గ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజె పి పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా, తెలంగాణకు ద్రోహం చేయడంలో మాత్రం కలిసి పనిచేస్తున్నాయని

(మిగతా 2వ పేజీలో)




## అనుమతి లేని కేబుల్స్‌ను తొలగించాల్సిందే

**::: హైకోర్టు**

అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్‌టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత

(మిగతా 2వ పేజీలో)

## ఓట్ చోరీతోనే బిజెపి గెలుపు



**::: పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

వర్ధన్నపేట (వరంగల్):రాష్ట్రం లో కాంగ్రెస్‌కు పోటీ ఏ పార్టీ లేదని, ప్రతిపక్షం అం తకన్నా లేదని పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా, ఇల్లందు నుండి వద్దన్నపేట వరకు పిసిసి చీఫ్‌తోపాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఎ నాగరాజు ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర జరిగింది. సోమవా రం రాత్రి జరిగిన పార్టీ జనహిత పాదయాత్ర సభ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

(మిగతా 2వ పేజీలో)



## వారంలో మరింత యూరియా

**::: వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**

హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్‌ఎంపీలు కేంద్రం పై తీసుకువచ్చిన ఒత్తిడితో ఈ వారం రోజుల్లో రాష్ట్రానికి 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందే అవకాశం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా – రాష్ట్రానికి వచ్చిన వెం టనే డిమాండుకు అనుగుణంగా జిల్లాలకు పంపిణీ చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీచేశారు. – ఇతర దేశాల నుంచి యూరియా తెప్పించి, రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయడంలో కేంద్రం ఘోర విఫలమైందన్నారు. కేంద్ర వైఫల్యాలను రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నాలను రైతులు అర్ధం చేసుకున్నారని తెలిపారు. – కేంద్రం తరఫున రాష్ట్ర రైతాంగానికి యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి చింతిస్తున్నట్లు మంత్రి తుమ్మల విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారంగా రావాల్సిన యూరియాను వెంటనే తెప్పించేందుకు ఎంత వరకైనా పోరాడుతామన్నారు. రామగుండం ఫెర్టిలైజర్ నుంచి రావాల్సిన యూరియాను తెప్పించడానికి ఇప్పటికే సదరు కంపెనీ ఎండీతో మాట్లాడిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఇప్పటికే పాత నిల్వలతో కలుపుకొని 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను

(మిగతా 2వ పేజీలో)

## భరిస్తాం.. స్వప్రయోజనాలను పణంగాపెట్టం

**అమెరికా 50% టారిఫ్‌లపై మోదీ స్పష్టీకరణ**

**'ఆర్థిక' సమస్యకు పరిష్కారం కనుగొంటామని హామీ**

అహ్మదాబాద్: అధిక పన్నుల భారం మోపినా భరిస్తాంగానీ దేశ స్వప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ తెగేసి చెప్పారు. భారతీయ ఉత్పత్తులపై ఆగస్ట్ 27వ తేదీ నుంచి అమెరికా మోపిన 50 శాతం దిగుమతి టారిఫ్ భారంగా మారనున్న నేపథ్యంలో ప్రధాని స్పందించారు. సోమవారం సొంతరాష్ట్రంలో పర్యటన ఆరంభించిన ప్రధాని మోదీ రూ.5,477 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత రెండు కిలోమీటర్ల మేర రోడ్‌షో నిర్వహించారు. తర్వాత అహ్మదాబాద్‌లోని నికోల్ ప్రాంతంలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. " రైతులు, పశుపోషకులు, చిన్నతరహా పరిశ్రమల ప్రయోజ నాలే భారత్‌కు ముఖ్యం. అదనపు టారిఫ్‌ల పేరిట మాపై పెనుభారం మోపినా భరిస్తాం. అంతేగానీ స్వప్రయోజనాలను పణంగా పెట్టబోం" అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ భారత్‌పై విదేశీ ప్రభావాన్ని మోదీ ప్రధా నంగా గుర్తు చేశారు.

" ప్ర పంచ దేశాల్లో నేడు రాజకీ యాలు పూర్తిగా ఆర్థిక ప్రయోజనాల చుట్టూతా తిరుగుతున్నాయి. అయినా సరే నేను మహాత్మా గాంధీజీ చూపిన స్వదేశీ వస్తువు లకు పట్టం కట్టాలనే

(మిగతా 2వ పేజీలో)





బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు

::: రాహుల్ గాంధీ

వాయిస్ టుడే
మంగళవారం,
ఆగస్టు 26, 2025

# ఓయూ పూర్వ వైభవానికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది



ఆత్మ బలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాంత్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితర విద్యార్థులను స్మరించుకున్నారు.

### ఓయూ అంటేనే తెలంగాణ

'ఓయూ అంటేనే తెలంగాణ. రెండింటి మధ్య విడదీయలేని సంబంధం ఉంది. 1935లో వందేమాతరం, 1938లో సాయుధ రైతాంగ పోరాటం, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో ఓయూ విద్యార్థుల పాత్ర కీలకం. మలి దశ తెలంగాణ ఉద్యమం విద్యార్థుల ఆత్మ బలిదానాలతోనే విజయం సాధించింది. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, కేంద్ర మాజీ హోంమంత్రి శివరాజ్ పాటిల్, మర్రి చెన్నారెడ్డి, జార్జిరెడ్డి, జైపాల్‌రెడ్డి, గద్దర్ తదితరులను అందించిన ఘనత ఓయూది. చదువుతో పాటు తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు విద్యార్థులు ఎదిరించి పోరాడారు. యువతే దేశ సంపద. 21 ఏళ్లకు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అవుతున్నారు. యువకులు రాజకీయాల్లోకి ప్రవేశించి ఎమ్మెల్యేలు కావాలి..' అని సీఎం ఆకాంక్షించారు.

### నేనూ మీలో ఒకడినే..

ఓయూలో 60 ఏళ్లకు పైబడిన పాత భవనాలు ఉన్నాయని, కొత్త భవనాల నిర్మాణం, 2,500 మందికి సరిపడ కన్వెన్షన్ హాల్, ఇతర అవసరాలకు నిధులు మంజూరు చేయాలని వీసీ కుమార్ చేసిన విజ్ఞప్తిపై స్పందిస్తూ..ఇంజినీర్ల కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశించారు. 'ప్రజలకు పంచేందుకు భూములు లేవు.. ఇచ్చేందుకు డబ్బులు లేవు. నాణ్యమైన విద్యను మాత్రమే ఇవ్వగలం. ఈ సంవత్సరం విద్యకు రూ.40 వేల కోట్లు వెచ్చించనున్నాం. విద్యార్థులు బాగా చదువుకోవాలి. ఓయూలోనే చదివిన దయాకర్ ఎమ్మెల్సీ అయ్యాడు, బాలలక్ష్మీ, చారకొండ వెంకటేష్ ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు. నేనూ మీలో ఒకడినే. తెలంగాణలోనే పుట్టా..ఇక్కడే పెరిగా. ఇక్కడే చదువుకున్నా. జెడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ అయ్యా. మీరు చేస్తేనే సీఎం కూడా అయ్యా. మంత్రులు, ఎమ్మెల్యేలు మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. అపోహలకు, అబద్ధాల సంఘాలకు నమ్మి మోసపోకండి. డిసెంబర్‌లో ఒక పోలీసు కూడా లేకుండా ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభను ఏర్పాటు చేయండి. నా రాకను అడ్డుకునేవారు అడిగే అన్ని ప్రశ్నలకు జవాబు చెబుతా..' అని రేవంత్ పేర్కొన్నారు.

### కేసీఆర్, కేటీఆర్‌లకు అభివృద్ధి కన్పించడం లేదు..

'పొలిటికల్ జేఏసీ చైర్మన్‌గా తెలంగాణ కోసం పోరాడిన ప్రొ.కోదండరాం ఎమ్మెల్సీ పదవిని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లి రద్దు చేయించి పైశాచిక ఆనందం పొందారు. ఆయన్ను 15 రోజుల్లో తిరిగి ఎమ్మెల్సీని చేస్తాం. హెచ్‌సీయూ భూముల్లో ఏఐ టెక్నాలజీతో ఏనుగులు, సింహాలు పెట్టారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేవు.. మానవ మృగాలే ఉన్నాయి. తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దినా కేసీఆర్, కేటీఆర్‌కు కనిపించడం లేదు. నాపై విమర్శలు చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ అంతానికి ఈగల్ ఫోర్సును, అక్రమ కట్టడాల నిర్మూలనకు హైడ్రాను ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఓయూ భూములను ప్లాట్లు చేసి అమ్ముకుంటారు..' అని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు.

### సీఎం రీసెర్చ్ ఫెలోషిప్‌లు ప్రారంభం

ఓయూలో 2025%-%26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టిన సీఎం రీసెర్చ్ ఫెలోషిప్‌ను, విదేశాలలో పరిశోధనలకు వెళ్లే పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫెలోషిప్‌ను సీఎం ప్రారంభించారు. విద్యార్థుల పరిశోధనలకు.. సింగరేణి కాలరీస్, ఓయూ, ప్రభుత్వం, హెచ్ఎండీఏ ఆర్థిక సహకారంతో ఈ ఫెలోషిప్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. నెలకు రూ.5 వేల చొప్పున చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కాలేజీ విద్య కమిషనర్ శ్రీదేవసేన, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, తదితర నేతలతో పాటు పలువురు ఓయూ అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్‌ను మోడీ, రేవంత్ ముంచడం ఖాయం

సంచలన ఆ రోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి, ప్రధాని మోడీల మధ్య అంతర్గత ఒప్పందం ఉందని, దానివల్ల తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతూ, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడానికి తాపత్రయ పడుతున్నారని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఆ కత్తెర పట్టుకుని జాగ్రత్తగా తిరగండి సెటైర్ వేశారు. సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన రేవంత్ రెడ్డి, గతంలో కెసిఆర్ పునాది వేసిన భవనాలను ప్రారంభించి వచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు.

### మోడీ, చంద్రబాబు ఆదేశాలతోనే కాళేశ్వరం కుట్ర

కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేయకపోవడం పట్ల కెటిఆర్ మండిపడ్డారు. గోదావరి నీళ్లను దిగువకు పంపి చంద్రబాబు కడుతున్న కనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇది మోడీ, చంద్రబాబు ఆదేశాల మేరకే జరుగుతోంది అన్నారు. మోడీ, చంద్రబాబు ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి గోదావరి నీళ్లను కిందికి పంపించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం నీళ్లు ఆగకుండా, గోదావరి నీళ్లు కిందికి వెళ్లి చంద్రబాబు కడుతున్న బనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలనేది కేంద్రంలోని బిజెపి, రేవంత్‌కు ఇచ్చిన ఆదేశం అని, అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారని అన్నారు.

### యూరియా సంక్షోభానికి కాంగ్రెస్ పాలన కారణం

రాష్ట్రంలో ఒకవైపు యూరియా కొరత ఉంటే, మరోవైపు రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో సమావేశాలు పెట్టుకున్నారని కెటిఆర్ విమర్శించారు. యూరియా కొరతకు ఆపరేషన్ సిందూర్ కారణమని బిజెపి ఎంపీలు చెబుతున్నారని, అందుకే చైనా నుంచి ఎరువులు రాలేదని అంటున్నారని పేర్కొన్నారు. అసలు మనకు చైనాతో యుద్ధం జరిగిందా..? అని అడిగారు. రేవంత్‌పై మాట పడకుండా బిజెపి కాపాడుతోందని ఆరోపించారు. తెలంగాణకు ద్రోహం చేయడంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని కెటిఆర్ అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు, విభజన హామీలు %-% అన్నింటిలోనూ బిజెపి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. లక్షల ఉద్యోగాలు కల్పించే ఐటీఐఆర్ ప్రాజెక్టును బిజెపి రద్దు చేసిందని, హైదరాబాద్‌లోని డిఫెన్స్ కారిడార్‌ను కాదని బుందేల్‌ఖండ్‌కు తరలించిందని ఆరోపించారు. కేన్స్, మైక్రాన్ వంటి సంస్థల రూ. 10 వేల కోట్లకు పైగా పెట్టుబడులను కూడా గుజరాత్‌కు తరలించారని వివరించారు. పారిశ్రామిక రంగంలో అన్యాయం, విద్యా, సాగునీటి రంగాల్లో బిజెపి తీవ్ర మోసం చేసిందన్నారు. తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాల, మెడికల్ కాలేజీ, ఐఐఎం వంటి విద్యా సంస్థలను కూడా బిజెపి ఇవ్వలేదని గుర్తు చేశారు. అలాగే, పసుపు బోర్డును చిన్న రూమ్‌కు పరిమితం చేసిందని, కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు జాతీయ హోదా ఇవ్వలేదని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలు దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా ఎనిమిది చొప్పున ఎంపీ స్థానాలను పంచుకున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి హామీల వైఫల్యాలపై బిజెపి ఎంపీలు ఏనాడు ప్రశ్నించడం లేదని అన్నారు. కానీ రేవంత్‌కు రక్షణగా కెసిఆర్‌పై మాత్రం విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అమృత్ స్కాం, హెచ్‌సియు భూముల స్కామ్‌లపై ఆధారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం చర్యలు తీసుకోవడం లేదని కెటిఆర్ ప్రశ్నించారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వాలి

గత పదేళ్లలో కెసిఆర్ చేసిన పాలనను ప్రజలు మర్చిపోయారని, అందుకే ఇప్పుడు యూరియా వంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలు నమ్మి మోసపోవద్దని తాము ఆరోజు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో చెప్పిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా అందరినీ మోసం చేస్తోందని పేర్కొన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజలు తీర్పు ఇవ్వాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.



# భరిస్తాం..
# స్వప్రయోజనాలను పణంగాపెట్టం

బాటలోనే పయనిస్తున్నా. అందుకే చిన్నపరిశ్రమలు, కర్షకులు, పశుపోష కులకు నేనొక్కటే చెప్పదల్చు కున్నా. మీ ప్రయోజ నాలే నాకు సర్వోన్నతం. మీ ప్రయోజనాల విష యంలో మా ప్రభుత్వం ఏమాత్రం పట్టు సడలించదు. మాపై ఎంతటి ఒత్తిడి పడినా సరే మేం భరిస్తాం. మీ ప్రయో జనాలకు భంగం కల్గకుండా చూసుకుంటాం" అని మోదీ అన్నారు. "దుష్టశిక్షణ, శిష్టరక్షణ, శక్తిసామర్థ్యాలకు, పరి రక్షణకు మారుపేరైన సుదర్శన చక్రధారి అయిన మోహన్ కృష్ణ భగవానుడు, ఛరఖాధారి అయిన మోహన్ మహాత్మా గాంధీ చూపిన అడుగుజాడల్లో భారత్ పయనిస్తోంది. నూలు వడికే రాట్నం చక్రంతో గాంధీజీ స్వాతంత్రోద్యమాన్ని ఉరకలెత్తించారు. పహల్గాంలో ఉగ్ర ముష్కరుల పాశవిక దాడికి దీటుగా బదులిస్తూ భారత సైనికుల తెగువ, ధైర్య సాహసాలకు దర్పణమే ఆపరేషన్ సిందూర్" అని మోదీ అన్నారు. "60 నుంచి 65 ఏళ్లపాటు భారత్‌ను పాలించిన కాంగ్రెస్ కూడా 'దిగుమతి స్కామ్'లకు పాల్పడి భారత్‌ను పరాయి దేశాలపై సరుకుల కోసం ఆధారపడేలా మార్చేసింది. పరాధీనంగా మార్చేసి బాపూజీ కీలక ఉపదేశమైన స్వదేశీ మంత్రాన్ని కాంగ్రెస్ మంటగల్పింది. గాంధీజీ పేరు చెప్పుకుని తిరిగే కాంగ్రెస్ పెద్దలు ఆయన సూచించిన స్వచ్ఛత, స్వదేశీ పదాలను గాలికొదిలేశారు" అని మోదీ విమర్శించారు.

## బీహార్‌లో ఇండియా కూటమిదే
# గెలుపు : రాహుల్ గాంధీ

అరేరియా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి పార్టీలన్నీ కలిసికట్టుగా పనిచేస్తున్నాయని.. ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని.. ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బీహార్‌లోని అరేరియాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ తోపాటు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎన్నికలకు ప్రతిపక్ష కూటమి ఉమ్మడి మేనిఫెస్టోతో పోటీ చేస్తుంది దీనిని ఇప్పుడు రూపొందిస్తున్నామని, అధికార బిజెపి కూటమి ఓటమి ఇండియా కూటమి లక్ష్యం అని, బీహార్‌లో అధికార పక్షం గద్దెదిగడం ప్రజల ఆకాంక్ష. ఇది అనివార్యం అవుతుందన్నారు. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ సర్ వివాదాస్పదం అయింది. ఇండియా కూటమి సంఘటిత బలానికి బీహార్ వేదిక అవుతుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలన్నీ సిద్ధాంతపరంగా, రాజకీయంగా ఏకాభిప్రాయంతో ఉన్నాయి. పరస్పర ఆదరణ, గౌరవంతో సాగుతూ ఆశించిన సత్ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. బీహార్‌లో చేపట్టిన సర్ పూర్తి స్థాయిలో ఓట్ల చోరీ వ్యవహారం అయింది. ఎన్నికల సంఘం వ్యవస్థాగతంగా తన అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంది. అధికార బిజెపి అధికారం నిలబెట్టేందుకు తన వంతు పాత్ర పోషించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ మరో మారు ఆరోపించారు. అయితే బిజెపిపై ప్రేమతో ఇసి సాగించే ఆగడాలకు తాము అడ్డుకట్ట కడుతామని, అందుకే ప్రజలలో చైతన్యం కోసం యాత్ర చేపట్టినట్లు వివరించారు. తప్పు చేయడమే కాకుండా, తాము తప్పులు ఎత్తి చూపినప్పుడల్లా ఎన్నికల సంఘం ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. వేర్వేరు ధర్మాలను పాటిస్తున్న ఎన్నికల సంఘం తన సహజమైన నిష్పక్షపాత ధోరణిని వీడితే ప్రజాస్వామ్యయుత ఎన్నికల పరిస్థితి ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. బీహార్ ఎన్నికలకు ఇండియా కూటమి తరపున ముఖ్యమంత్రిగా తేజస్వీ యాదవ్‌ను ప్రకటిస్తారా? అనే ప్రశ్నకు రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వలేదు. తామంతా ఒక్కటే అని,ముందుగా ఓట్ల చోరీకి అడ్డుకట్ట వేయాల్సి ఉందని చెప్పారు. విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నేత దీపాంకర్ భట్టాచార్య, ముఖేష్ సైనీ ఇతరులతో పాటు కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా పాల్గొన్నారు.

## విద్యార్థుల ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య:హరీష్

ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి వెళ్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. వెంటనే వారిని విడుదల చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను రేవంత్‌రెడ్డి తన వద్ద పెట్టుకున్నది అని నిలదీశారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ రేవంత్‌రెడ్డి ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని, మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా..? అని ప్రశ్నించారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చారని మండిపడ్డారు. కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం..కెసిఆర్ హయాంలో ఒయులో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా ఆయన చేసింది ఏముంది..? అని అడిగారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు.. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు..నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని అన్నారు. 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది, విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది అని మండిపడ్డారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరని పేర్కొన్నారు. ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు..పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు అని చెప్పారు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తారని, ఉద్యోగాల పేరిట రేవంత్‌రెడ్డి చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తారని హెచ్చరించారు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ పక్షాన హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# ఓట్ చోరీతోనే బిజెపి గెలుపు

కవిత, – కెటిఆర్ పంచాయితీ తెగేసరికి మరో పదేళ్లు పడుతుందని, గడిచిన పదేళ్లు మో సం చేసిన కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని అ న్నారు. దోచుకున్న సొమ్ము బయటకు తీయమం టే వారు సుప్రీంకోర్టుకు వెళ్లారని మండిపడ్డారు. వాళ్ళు రాజకీయంగా ఉండరని ఎద్దేవా చేశారు. వ చ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ వంద సీట్లు గెలుస్తుందని, ఇ దే వర్ధన్నపేట గడ్డపై విజయోత్సవ సంబరాలు జరుపుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఏ ర్పాటు చేసిన సభలో మహేశ్ కుమార్ గౌ డ్ మాట్లాడుతూ.. దొంగ ఓట్లపై ప్రశ్నిస్తే ఇసి బిజెకికి వత్తాసు పలుకుతోందన్నారు. ఆదివారం తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, తెలంగాణలో గెలిచి న 8 మంది బిజెపి ఎంపిల గెలుపు పట్ల తమకు అ నుమానం ఉందన్నారు. తెలంగాణలో ఓట్ల దొంగిలింపు జరిగిందనే ఆరోపణలు చేస్తే తనపై విమర్శ లు చేస్తున్నారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ఆ ఫ్ ఇండియా స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ, కానీ బిజెపికి వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. మహారాష్ట్రలో ఓటు వేసిన వారు నిజామాబాద్‌లో కూడా వేశారని ఆరోపించారు.

# రాష్ట్రంలో 4 రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్: రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని దీంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురుస్తాయని పేర్కొంది. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ తదితర జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్గిరి, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# వారంలో మరింత యూరియా

రైతులకు అందించినట్లు మంత్రి తుమ్మల వివరించారు. కేంద్రం అసమర్థత కారణంగా ఏర్పడ్డ యూరియా కొరతపై, జిల్లాల్లో రైతుల ఆందోళనల నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రైతాంగానికి ఆరు పేజీల బహిరంగ లేఖ విడుదల చేశారు. ఇటీవల యూరియా కొరతపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందిస్తూ సాగుతున్న రైతుల ఆందోళనలు, చెప్పులు పెట్టి క్యూ లైన్ లు ఉండడంపై ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శల్లో వాస్తవాలను బహిరంగలేఖలో వివరించారు. యూరియా కొరతకు కారణాలు ఏమిటి ? వాస్తవాలు దాచి పెట్టే పెద్దలు ఎవ్వరు ? రైతుల ముసుగులో ప్రేరేపిత ఉద్యమాలు చేసే పార్టీలు ఏవీ ? అనే అంశాలపై వ్యవసాయ శాఖ మంత్రిగా తెలంగాణ రైతన్నలకు వాస్తవాలు తెలియజేస్తున్నట్లు ఆ బహిరంగ లేఖలో వివరాలను పొందుపరిచారు.

# ఉత్తమ టీచర్ మారం పవిత్ర

హైదరాబాద్:జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్- 2025ను కేంద్రం ప్రకటించింది. అవార్డులకు వివిధ రాష్ట్రాలకు చెందిన 45 మంది ఉపాధ్యాయులను కేంద్రం సోమవారం ఎంపిక చేసింది. వీరిలో తెలంగాణ రాష్ట్రం నుంచి సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారు. ఎపిలోని విశాఖ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన తిరుమల శ్రీదేవి ఈ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయనున్నారు. అవార్డు గ్రహీతలను రూ.50 వేల నగదు, సిల్వర్ మెడల్‌తో సత్కరిస్తారు.

# అనుమతి లేని కేబుల్స్‌ను తొలగించాల్సిందే

విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# గీతంలో మెగా రక్తదాన శిబిరం

**బ్రహ్మకుమారీస్, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ .. 160 మంది రక్తదానం**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణిజీ 18వ పుణ్యతిథిని సార్వత్రిక సోదర దినోత్సవం (యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే)గా జరుపుకుంటారు. భారతదేశం, నేపాల్ లలో లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి, గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాలని బ్రహ్మకుమారీస్ సంకల్పించారు. ఇందులో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం (25-8-2025న) మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్రహ్మకుమారీలు (చందానగర్ శాఖ), సోషల్ సర్వీస్ వింగ్ (ఆర్ఈఆర్ఎఫ్), భారతీయ రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజ హితం కోరుతూ చేసే నిస్వార్థ చర్యగా వారు అభివర్ణించారు. ప్రాణాలను కాపాడడంలో, సమాజంలో కరుణ, బాధ్యతాయుత స్ఫూర్తిని పెంపొందించడంలో స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ఈ కార్యక్రమంలో దాదాపు 160 మంది స్వచ్ఛంద సేవకులు (గీతం విద్యార్థులు) రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. రక్తదాతలకు బ్రహ్మకుమారీలు ప్రశంసా పత్రాలను, రిఫ్రెష్ మెంట్లను అందజేశారు. ఈ శిబిరంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్, రెడ్ క్రాస్ వైద్యులు చురుకుగా పాల్గొని, రక్తదానం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. వైద్య నిపుణుల ప్రకారం, ఒక యూనిట్ రక్తం ముగ్గురి నుంచి నలుగురి ప్రాణాలను కాపాడుతుందని, ఒకటి రెండు రోజులలో శరీరం కొత్త రక్తాన్ని నింపుకుని దాతలను తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. రక్తదానం ఇనుము స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుందని, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. రక్తదానానికి ముందు ఉచిత ఆరోగ్య పరీక్షలు (రక్తపోటు, హిమోగ్లోబిన్ వంటివి) ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో సాయపడతాయన్నారు. అంతేగాక, దాతలు అంతర్గత శాంతి, సంతృప్తి, ఆనందాన్ని అనుభవిస్తారని నిపుణులు పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి యువకులు బిజెపి పార్టీలో చేయడం సంతోషం

**- మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై దేశ భద్రత, అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమని ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఫణిందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ న్యూశాంతి నగర్ , సత్యనగర్,గాంధీనగర్ కు చెందిన పలువురు నాయకులకు, యువకులకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ లోకి చేరినవారు మొగిలిపాక అరుణ్, అనబోయిన రాజేందర్, సేనిగారం అభిరాం,పుట్టల రవితేజ, అనబోయిన సాయి, నాగరాజ్ వారి అనుచరులు భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి సీనియర్ నాయకులు ధర్మ రెడ్డి,డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ , ఉపాధ్యాక్షులు భవిష్ ప్రసాద్, సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా, డివిజన్ కోశాధికారి దువల రమేశ్,అంజి రెడ్డి,ఆడెపు రమేష్, వెంకట్, నవీన్, జైరాం , నిశాంత్,ఉదయ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి హిమాయత్ నగర్ డివిజన్ కన్వీనర్ గా గోపిశెట్టి ప్రమోద్

హైదరాబాద్, ఆగస్టు 25: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి హిమాయత్ నగర్ డివిజన్ కన్వీనర్ గా సీనియర్ బిజెపి నేత, ప్రముఖ సేవా కార్యకర్త గోపిశెట్టి ప్రమోద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర నాయకులు ఆలే భాస్కర్ నియామకపు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు బద్దం మహిపాల్ రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి, కె. నర్సింగ్ రావు గౌడ్, సంజయ్ గనాటె, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధితోనే సనాతనన ధర్మరక్షణ

**మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మన సంస్కృతిని, సనాతన భారతీయ ధర్మాన్ని పరిరక్షించుకోవడానికి ఆలయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ మల్లపూర్ కేబుల్ చౌరస్తాలో శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 అడుగుల విశ్వరూప అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణ సుందరీకరణ పనులకు సోమవారంనాడు ఆయన శంఖు స్థాపన చేశారు. ఆలయాలతో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని,ముఖ్యంగా యువత ప్రశాంత జీవనం గడపడానికి ఇది ఎంతైనా అవసరమని అన్నారు. భక్తుల సౌకర్యార్థం విగ్రహం చుట్టూ రేకుల షెడ్డు నిర్మాణం ఆయనే స్వహస్తాలతో భూమిపూజ చేసి, షెడ్డు పిల్లర్ నిలబెట్టడంతో ఈరోజు వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి వి ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పోరేటర్లు శ్రీ పి దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయిజెన్ శేఖర్, మాజీ కార్పోరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, విహెచ్ పి అధికార ప్రతినిధి రావినూతల శశిధర్,ఎమ్మార్పిఎస్ నాయకులు బాబు,పలు పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు. శ్రీ రామానుజ సేవాట్రస్టు చైర్మన్ డా. ధనుంజయ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ ఈటెల రాజేందర్ సహా రాజకీయ ప్రముఖులందరికీ పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. శంకుస్థాపన కార్యక్రమం తర్వాత వందలాది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

# 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

తెల్లాపూర్ / తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో, కొల్లూరులో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యు జి డి, సీసీ రోడ్లు, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ నరసింహ, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే**

**మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల నగదు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కలిశారు. గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో 5 గురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు. మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ కు సహాయం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి రామంతపూర్ సంఘటన విషయాన్ని వివరించారు. అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన మందముల్ల పరమేశ్వర్ రెడ్డి దంపతులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి/ సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సోమవారం సూభాష్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,బోపన్నపల్లి సుధాకర్ రెడ్డి,కంది ఆగి రెడ్డి,ఆకారపు అరుణ్,తెల్కల మోహన్ రెడ్డి, రమేష్ నాయక్,సల్ల ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# "లైఫ్ సెల్ డయాగ్నస్టిక్ - ఆద్య శ్రీ శాంపిల్ కలెక్షన్ సెంటర్"ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 25( వాయిస్ టుడే)/ నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ లో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన "లైఫ్ సెల్ డయాగ్నస్టిక్ - ఆద్య శ్రీ శాంపిల్ కలెక్షన్ సెంటర్" ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ నిర్వాహకులు మహేందర్ నాయక్, లోహిత్ బెల్లంకొండ, సతీష్ తో కలిసి ప్రారంభించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను మహేందర్ నాయక్, లోహిత్ బెల్లం కొండా ను కోరారు.అనంతరం నిర్వాహకులు మాజీ డిప్యూటీ మేయర్, నాయకులను, కాలనీ అసోసియేషన్ సభ్యులను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్,వైస్- ప్రెసిడెంట్ పవన్, నర్సింహా నాయక్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, 191 మహిళా అధ్యక్షురాలు శోభరణి, మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు మల్లారెడ్డి, పూర్ణ, మధు,తిరుపతి, మల్లేష్, మాధవరావు, మాధవ్ ,రవీందర్ రెడ్డి, ప్రదీప్ బాలకోటయ్య ప్రభాకరాచారి,శంభో, జితేందర్, రామ్ పరమేష్ ,ఆనంద్ బెహరా, స్వామి, సంపత్, శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 25( వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో సోమవారం కలిసి పలు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి నిధుల నుండి 25కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గతంలో ఇదే విషయంపై మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. త్వరతగతిన నిధులను మంజూరు చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై వెంటనే నిధులను మంజూరు చేసేందుకు అధికారులకు సూచిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు తెలిపారు.



# ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసిన బ్యాంక్ కాలనీ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 25( వాయిస్ టుడే) : 132 - జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆర్.క్రిష్ణ కుమార్ గౌడ్, నూతన సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... బ్యాంక్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, మరియు వారి కార్యవర్గ సభ్యులకు నా శుభాకాంక్షలు. సంక్షేమం సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మౌలిక వసతులను కల్పనలో బ్యాంక్ కాలనీతో పాటు జీడిమెట్ల డివిజన్లోని ఇతర కాలనీలలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉంటే పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బి.సర్వేశ్వర్ రావు, జి.జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు జీ.మల్లేష్, రమేష్, జనరల్ సెక్రటరీ క్రిష్ణ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, నిర్వాహకులు .బసంత్, శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ శ్రీధర్, పెంటయ్య, బాలయ్య, సురేష్, రాజేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, నర్రా బిక్షపతి, నరసింహారెడ్డి, శంకరప్ప, అంజిరెడ్డి, కాలనీ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు.**

**- వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు**



వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 26 ఆగష్టు 2025



## శ్రీగణేష్ గడ్డ సిద్ధి గణపతి దర్శనానికి పాదయాత్రగా వెళ్లిన కాట దంపతులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరువు నియోజకవర్గం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నివాసం నుండి రుద్రారం లోని శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం వరకు భక్తిశ్రద్ధలతో కొద్ది గణపతి దర్శించుకునేందుకు పాదయాత్రను నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులు మరియు నియోజకవర్గ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు అభిమానులు విచ్చేశారు. అనంతరం మాట్లాడుతూ వినాయక చవితి ముందుగా శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి ప్రత్యేక పూజలు వేదమంత్రాలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు గ్రామ ప్రజలు మమ్మల్ని అభిమానుల వారి కుటుంబాలు మరియు రాష్ట్రంలోప్రజలు సుఖసంతాలు సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సిద్ధి గణపతి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించారు అన్న ప్రసాద వితరణ కార్యక్రమని పాల్గొని పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు కాట సుధ శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన రుద్రారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి రుద్రారం శ్రీ గణేష్ గడ్డ వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, పటాన్చెరు మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, భ్రమరాంబిక మల్లికార్జున స్వామిఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, బొంతపల్లి ఆలయ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తవల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజశేఖర్,వడ్డే కృష్ణ, హమీద్, నందిగామ విక్రం గౌడ్,, పాటి గోపాల్ యాదవ్, మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్, లక్ష్మారెడ్డి,సందీప్ గౌడ్, నారాయణ, రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 25: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండీ రూ 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపాసంహరించుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## మందమర్రి మండల సమస్యలపై తాసిల్దార్‌కు బిజెపి నాయకుల వినతి పత్రం



రామకృష్ణాపూర్ ఆగస్టు 25 ( వాయిస్ టుడే): మందమర్రి మండలంలోని పలు సమస్యలపై బిజెపి మండల అధ్యక్షుడు సప్పిడి నరేష్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు ధన్ సింగ్, సీనియర్ నాయకులు తాసిల్దార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ 2009 లో 20 ఎకరాల స్థలంలో శంకుస్థాపన చేసిన లెదర్ పార్క్ ఇప్పటివరకు పూర్తి కాక ,ఎలాంటి అభివృద్ధి పనులు లేక నిరుద్యోగ సమస్య ఏర్పడిందని అన్నారు.పదివేల మందికి జీవనోపాధిగా ఉండాల్సిన లెదర్ పార్కును అభివృద్ధి చేయకపోవడం తొ ఆ స్థలం కబ్జాకు గురయ్యే అవకాశం ఉందన్నారు. లెదర్ పార్క్ నిర్మాణం పూర్తి చేసి స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్ కార్మికులు వాణిజ్య, వ్యాపారం చేసుకుంటూ గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నారని,. సింగరేణిలో గల అన్ని ఏరియాలకు పట్టాలు మంజూరు చేసిన ,మందమర్రి మున్సిపాలిటీలో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు మంజూరు చేయలేదని ,అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి బిజెపి టౌన్ ప్రెసిడెంట్ ధన్ సింగ్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్య, డ్రైనేజ్ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డీ.డీలు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మార్వో ని కోరారు. గతంలో మందమర్రి మండల పరిధిలోని ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసిన ఇప్పటివరకు ప్రారంభం కాలేదని, ఇప్పటికైనా మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించి వెంటనే పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్దన్, సీనియర్ నాయకులు ఆరు ముళ్ళ పోషం, సంజీవరావు, ది.వి దీక్షితులు ,మల్యాల రాయమల్లు బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శి కళాధర్ , ఉపాధ్యక్షులుగడ్డం రాజేశ్వరరావు ,గడ్డం సంపత్ వైద్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా సహాయ ఫౌండేషన్ మట్టి వినాయకుల పంపిణీ చేయడం సంతోషకరం





**ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

**ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడండి**

**ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- పర్యావరణ పరిరక్షణలో భాగంగా సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం సంతోషకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి కి ప్రతి సంవత్సరం మాదిరిగానే మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహీత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి..ఆకుల మహేందర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్,గడ్డం పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ భాగయత్ లో మహిళాలకు మట్టి వినాయకుని విగ్రహలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహీత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

నాగార్జునసాగర్ ఆగస్టు 25 వాయిస్ టుడే ప్రతినిధి : నాగార్జునసాగర్, స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ను ఇంటర్నెషనల్ జె ఎం జె సోసైటి, ఇటలీ(రోమ్) నుండి మన భారతీయ రెవరెండ్ సిస్టర్ మేరీ, సుపీరియర్ జనరల్ మరియు రెవరెండ్ సిస్టర్ ట్రీజ, జనరల్ కౌన్సిలర్ సందర్శించినారు. పాఠశాల యొక్క పనితీరు, విద్యా ప్రణాళిక ను, క్రమశిక్షణను కొనియాడారు. విద్యార్థులకు భావి జీవితానికి కావలసిన నూతన నైపుణ్యాలను నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచనలు, సలహాలు అందచేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలితా, సిస్టర్ మతీన, ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 6వ తేదీన గూడెంలో గణేష్ నిమజ్జనం ఉత్సవం

**విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 25: ప్రతి ఏడాది నిర్వహించే వినాయక ఉత్సవాలు ఈనెల 27వ తేదీన ప్రారంభమై వచ్చేనెల 6వ తేదీన నిమజ్జన ఉత్సవంతో ముగుస్తాయని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తెలిపారు. సోమవారం పట్టణంలోని భజన మందిరం సమీపంలో ఉన్న వివేకానంద హై స్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని, 50 ఏళ్లుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయని ఈ ఏడాది కూడా ఆ స్థాయిలోనే నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందని వివరించారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం హర్షించదగిన పరిణామంగా అభివర్ణించారు. అదేవిధంగా పోలీస్ శాఖ కూడా మానవతాదృక్పథంతో వ్యవహరించి మైక్ పెర్మిషన్ కు సంబంధించిన రూ 1500 అనుమతులను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, విచ్చలవిడిగా కనెక్షన్లు ఇవ్వకుండా మండపాల నిర్వహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు, స్థానికులకు, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండపాలు నిర్మించుకోవాలని, విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనం రోజున విగ్రహాలతో క్రమశిక్షణగా ప్రకాశం స్టేడియం కు సాయంత్రం 4 గం.లకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రగా సూపర్ బజార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకోవాలని చెప్పారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత భక్తి భావంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. గణేష్ మండపాలకు బ్యానర్లు, జెండాలు, పూజా ద్రవ్యాలు ఉచితంగా పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొదమ సింహం పాండురంగాచార్యులు, పలివేల సాంబశివరావు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు మెరుగు చింటేశ్వరరావు, కోశాధికారి వందనపు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ, కొల్లు పద్మ, సాగర్, సందీప్, పులిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్చక ఉద్యోగుల మలిదశ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ ఎన్నిక





## సంఘ శ్రేయస్సుకై నా వంతు పాటుపడతాను: గొల్లపల్లి గణేష్

వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25: హైదరాబాదులోని బోలక్పూర్ భవాని శంకర దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలో వివిధ దేవాలయాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉన్న అర్చక ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సమావేశంలోనే అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి అనే నూతన సంఘాన్ని సభ్యులందరూ ఏర్పరచుకున్నారు. ఈ క్రమంలో సంఘం యొక్క నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగులుగా అర్చకులుగా ఉండబడిన అందరికీ ఉద్యోగ భద్రత, తో పాటు పలు అంశాలను గూర్చి భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు నూతన కమిటీని ఎన్నుకోగా అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి రాష్ట్ర ఉద్యోగుల అధ్యక్షుడిగా దురిశెట్టి విద్యాసాగర్ ను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ (మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం సిబ్బంది) లను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులందరూ కలిసి రాష్ట్ర కమిటీని ఘనంగా సత్కరించారు.

తనపై నమ్మకంతో ఈ మహత్తరమైన బాధ్యతను అప్పచెప్పినందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంఘం యొక్క అభ్యున్నతికి సభ్యులందరి సమస్యలపై మున్ముందు పోరాడేందుకు నా వంతు సహకారం అందిస్తూ ముందుకు సాగుతానని గొల్లపల్లి గణేష్ తెలిపారు.

# స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి!

## ఐక్యత తోనే అభివృద్ధి సాధ్యం

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

## ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఆగస్టు-25వాయిస్ టుడే : పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, పడాల అజయ్ గౌడ్,వొద్ది ప్రసాద్ రావు లోకపేట మాజీ సర్పంచు. కొక్కిరాల మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సుల్తానాబాద్, ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్, మండలాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్న కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఒక్కొక్క వర్షపు బొట్టును ఒడిసిపట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు కడెం చెరువుల ద్వారా ప్రజలకు రైతులకు త్రాగు సాగునీరు అందిస్తుంటే అవగాహన లేని మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం మోటార్లను స్టార్ట్ చేస్తామంటూ మాట్లాడుతున్నారని అన్నారు. ఒక్కో బి ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధి అధికారం కోల్పోయిన అనంతరం మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్ లో పెడుతూ రైతుల వని ప్రజలను మభ్యపెడుతున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారన్నారు.స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ఎమ్మెల్సీ ఎమ్మెల్యేగా తమపై ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ, తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా తెలంగాణ సాధన కోసం కృషి చేశానని సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి జరగాలని గతంలో బిఆర్ఎస్ పార్టీతో పని చేశానని తిరిగి అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులు తమ సొంత ఆస్తులను పెంచుకునేందుకే ప్రయత్నించారు. తప్ప అభివృద్ధిని విమర్శించారన్నారు.కాంగ్రెస్ పార్టీ పెద్దలతో తాను అనేక సందర్భాలలో చర్చించారని రాహుల్ గాంధీ టీమ్ మెంబర్ గా ఉండి పార్టీ ప్రతిష్టకు కృషి చేశానని పేర్కొన్నారు.పెద్దల సభలు ఉన్న ప్రజా ప్రతినిధులు రాష్ట్రాల లో ప్రభుత్వాలు అభివృద్ధి చేపడుతుంటే సహకరించాలి, తప్ప అడ్డుకోకూడదని బిజెపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించకపోవడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలను పెండింగ్ బిల్లులను ప్రస్తుతం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.తాను పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిని రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తో కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యతానని నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులుగా గెలిపించే విధంగా తోడ్పడుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు.అనంతరం పార్టీలో కలిసిన నేతలకు కండువాలు కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు సుల్తానాబాద్ మండల పడాల అజయ్ గౌడ్ మాజీ సర్పంచ్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గర్రెపల్లి పలు కుల సంఘాల నాయకులు, మాజీ వార్డు సభ్యులు వీరితో పాటు పలువురు బీజేపీ యువకులు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది.

వీరితో పాటు మూడు వందల మంది నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, సామ రాజేశ్వర్ రెడ్డి, గజవేన సదయ్య, , సురేష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, డి దామోదర్ రావు, పన్నాల రాములు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దయనీయ స్థితిలో మోడల్ స్కూల్ ఆదుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి

### పాఠశాలలోకి నీరు రావడంతో దోమలు తీగల వ్యాప్తి ఇబ్బంది పడుతున్న విద్యార్థులు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 26 ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్ పరిస్థితి రోజురోజుకు అద్వానంగా తయారవుతుంది పాఠశాలలో మీరు వచ్చి చేరడంతో ఈగలు దోమలు వ్యాప్తి చెందడంతో విద్యార్థులు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు వారు అనారోగ్యం పాలు కూడా అవడం జరుగుతుంది అయితే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కోరుతున్నారు పక్కన ఉన్న కుంట ద్వారా నీరు స్కూల్ లోకి రావడం జరుగుతుంది. దానికి శాశ్వత పరిష్కారం చూపించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూలుకు పంపించాలంటే భయాందోళన గురవుతున్నారు. ఈగలు దోమల మధ్య పాఠశాల దినదిన ఘనంగా గడుపుతుంది ఇకనైనా అధికారులు రాజకీయ నాయకులు చొరవ చూపి మోడల్ స్కూల్ లోకి వచ్చే వాటర్ ను దాని శాశ్వత పరిష్కారాన్ని చూపించి పిల్లలను ఈగలు దోమల వ్యాప్తి నుండి రక్షించి వారు మంచి వాతావరణంలో చదువుకునే విధంగా ఒక మార్గం చూపించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.



## రైతులకు తక్షణమే యూరియ అందించాలి

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : రైతులకు తక్షణమే యూరియ ను అందించాలని బిఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో నెలకొన్న యూరియ కొరత పట్ల దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియ ను అందజేయాలని అన్నారు. లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని అన్నారు.లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు రైతు వేదిక నందు వ్యవసాయ అధికారి రాకేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, బట్టు కనకరాజు, బానోత్ శ్రీకాంత్ నాయక్, చిర్రా వెంకన్న, తరాల మహేష్, లావుడియా వెంకటేష్, బద్రు ,భానోత్ రవి ,పొగాకు వెంకటేశ్వర్లు, మాలోత్ రాజు, కొంపల్లి వెంకన్న, శ్రీనివాస్, పరిపూర్ణ చారి, తరాల దాము, మాలోతు రాజు, లాల్ తండ శీను, కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్, పొదిలి వెంకటాచలం, కోట రాంబాబు, గోనె సురేష్, తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కొత్తపల్లి బిజెపి శ్రేణులు

## మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్ రూరల్,ఆగస్టు 25(వాయిస్ టుడే): బిజెపి పార్టీపై,కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై కొత్తపల్లి బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భగ్గుమన్నారు.మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ,ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందన్నారు. బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను మండల శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.ఓట్ చోరీతో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచిందా అనే విషయంపై మహేష్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహేష్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని,ఓట్ చోరీ జరిగితే తెలంగాణలోబీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎందుకు వస్తాయి?అని ఆయన ఘాటుగా విమర్శించారు.ప్రజల కోసం, హిందుత్వం కోసం , దేశం కోసం , దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది,కొట్లాడుతుంది.వీటి కోసం బీజేపీ పని చేయడం తప్పా? బిజెపి గురించి దేశ ప్రజలకు అర్థమైంది కాబట్టి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ అడ్రస్సును ప్రజలు దేశవ్యాప్తంగా గల్లంతు చేశారన్నారు. ఆరూ గ్యారంటీలు,420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని,ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడే స్థితులు నేడు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక, బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు.కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్ కు ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీతో గెలుపొందారని తెలిపారు.అలాంటి గెలుపును,కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాడి రమేష్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజనీ కుమార్, సోమినేని కర్ణాకర్, బోనాల నరేష్, కడారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, మెరుగు మల్లేశం, కట్ల శ్రీనివాస్, బోయిని మహేందర్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు





## జన్మదినం సందర్భంగా గ్యాస్ కనెక్షన్ సిలిండర్ అందజేత

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-25 వాయిస్ టుడే: సుల్తానాబాద్ జడ్పిటిసి అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన న్యాతరి పద్మ, అంజయ్య కుటుంబ సభ్యులకు ఐతరాజుపల్లి మాజీ వార్డు సభ్యులు మద్ది సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్యాస్ కనెక్షన్ సిలిండర్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మద్ది సాయి కిషోర్ మాట్లాడుతూ వర్షాలు పడితే వంట కూడా చేయని పరిస్థితుల్లో ఉన్న ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యులకు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ జన్మదిన సందర్భంగా వారికి గ్యాస్ కనెక్షన్ సిలిండర్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం సహకరించినందుకు వారికి మా గ్రామ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ మరింత ధైర్యాన్ని అందజేయాలని కోరుకుంటూ మనోజ్ గౌడ్ కు మా గ్రామ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్వల మధుకర్, రాయిల్ల రాజు, ఈర్ల కార్తీక్, ఆకుల అనిల్, కల్వల అవినాష్, ఈర్ల అమరేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## గత ఎనిమిది సంవత్సరాలుగా బాల్యమిత్రుల కమిటీ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు

### రిటైర్డ్ ఐపీఎస్ ఎస్పీ ఉప్పు తిరుపతి

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఆగస్టు-25 వాయిస్ టుడే: ఎనిమిది సంవత్సరాల నుండి బాల్య మిత్రుల కమిటీ ద్వారా అనేక రకాల సామాజిక సేవలు చేస్తూ.... పేదలను ఆదుకోవడం జరుగుతుందని రిటైర్డ్ ఐపీఎస్ ఎస్పీ... 1979.... 81 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్య మిత్రుల కమిటీ గౌరవ అధ్యక్షులు ఉప్పు తిరుపతి అన్నారు, సుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి విజయ గార్డెన్లో బాల్య మిత్రుల వార్షిక సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ బాల్య మిత్రులందరం సేవా ట్రస్ట్గా ఏర్పడి సామాజిక సేవలు చేయడం జరుగుతుందన్నారు. ఎస్పీగా పదవి విరమణ పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని తిరుపతి లక్ష్మీ దంపతులను బాల్య మిత్రులంద రూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. బాల్య మిత్రుల బృందం 16 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా ఈ సమావేశానికి వచ్చిన 12 మంది కి సన్మానం చేశారు. కమిటీ అధ్యక్షుడు కోటా లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు పురం ప్రేమ్చందర్రావు, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, కోశాధికారి కొమురవెల్లి సుధాకర్, ధనాయక్ దామోదర్ రావు, బాలకిషన్ ప్రసాద్, వీర లక్ష్మణ్ , శారద, విజయ్ కుమార్, రామస్వామి, కరుణాకర్, రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, తిరుపతి, గోలి రమేష్ పలువురు పాల్గొన్నారు.




## తలపుల పుటలు పుస్తకం మిట్టపల్లి ప్రవీణ్‌కు అంకితం

### - బూర్ల వెంకటేశ్వర్లు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఆగస్టు-25 వాయిస్ టుడే: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగిన బూర్ల వెంకటేశ్వర్లు రచించిన తలపుల పుటలు పుస్తకం సామజిక వేత్త బీజేపీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, సతీమణి స్వాతి లకు అంకితం చేసారు, ఇట్టి కార్యక్రమానికి బూర్ల వెంకటేశ్వర్లు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిట్టపల్లి ప్రవీణ్ ఆత్మీయతకు, మంచి తనానికి,సేవతాత్పరతకు ఈ తలపుల పుటలు పుస్తకం అంకితం ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం లో తేరవే అధ్యక్షులు సి వీ కుమార్,నలిమేలా భాస్కర్, అన్నవరం దేవేందర్, నగునూరి శేఖర్, కలవకుంట రామకృష్ణ, కొండి మల్లారెడ్డి,ఇతర కవులు తదితరులు పాల్గొన్నారు..



# పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది
# జనహిత యాత్ర.. పిచ్చి యాత్ర

## "కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఖతం చేసే యాత్ర'



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 26 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.

బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు.. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది. మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి.

పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే. మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా? దేశంలో 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే. ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా? ఫలానా పని చేసినం. కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు? మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

హిందూ ధర్మం కోసం, సనాతన ధర్మం కోసం నిరంతరం పోరాడే పార్టీ బీజేపీ, పోరాడే నాయకుడు బండి సంజయ్. రంజాన్ పండుగలకు, మక్కా పర్యటనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఎన్నడైనా కాంగ్రెస్ నేతలు స్పందించారా? గోమాతలను వధిస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? బైంసా అల్లర్లు, పాతబస్తీ అల్లర్లుసహా తెలంగాణలో మైనారిటీ మూకలు హిందువులపై దాడులు చేసి ఇండ్లు తగలబెడితే ఎన్నడైనా నోరు మెదిపారా? 15 నిమిషాల టైమిస్తే హిందువులను ఖతం చేస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడితే మాట్లాడారా?

42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ గారు, బీజేపీ నాయకులే కదా? మైనారిటీ ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవుళ్లను కించపర్చే సంస్కృతి కాంగ్రెస్ దే. బరాబర్ హిందువుల గురించి, హిందూ దేవుళ్ల గురించి మాట్లాడతాం.

బండి సంజయ్ ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిండు. 1.కరీంనగర్ నుండి వరంగల్ వరకు 4 లేన్ విస్తరణ కోసం ....రూ.2,146 కోట్ల 86 లక్షలు. 2.ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు విస్తరణ పనుల కోసం... రూ.578 కోట్ల 85 లక్షలు తెచ్చిండు 3. ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటిక కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చిండు. 4.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ కోసం..రూ.154 కోట్ల 74 లక్షలు 5. %జ=×ఖీ% (కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి) ద్వారా దాదాపు రూ.300 కోట్లకుపైగా తెచ్చిండు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.120 కోట్ల 90 లక్షలు తెచ్చిండు. 7.శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హోదా తీసుకొచ్చిండు. 8.ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తెచ్చిండు. 9.కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.51 కోట్ల 80 లక్షలు తీసుకొచ్చి ఎయిర్ పోర్టు లెక్క మార్చిండు 10. రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయించిండు. 11.దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయించి 1, 2 నెలల్లో ఆర్వోబీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నడు. 12.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.156 కోట్లతో ప్రతిపాదనలు... నిధులివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో... కేంద్రమే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసింది. పనులు కొనసాగుతున్నాయి. 13. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణంసహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా నిధులిచ్చినం. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం... రూ.2151 కోట్ల 35 లక్షల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదించేలా చేసి అన్ని అడ్డకుంలను అధిగమిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చేయబోతున్నడు...

బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే....ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది?

తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నా. దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా? నిజంగా ఉమ్మడి కరీంనగర్ లో దొంగ ఓట్లనే వాడుకుంటే... బండి సంజయ్ మాత్రమే ఎంపీగా బంపర్ మెజారిటీతో ఎందుకు గెలుస్తారు?

తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? ... సిగ్గుండాలే మాట్లాడటానికి? అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ ని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో క్రరుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలనిహెచ్చరిస్తున్నాం

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వినర్ జనగామ వేణుగోపాలరావు. మండల ప్రధాన కార్యదర్శి లు చెరుకు సంపత్.మడక రవికుమార్. మాజీ %ర% మొర్చ జిల్లా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్ .మాజీ సర్పంచ్ మాలోత్ రాజు కుమార్ జన్నారపు కళ్యాణ్ విష్ణు తంగళ్లపల్లి రాహుల్. తదితరులు పాల్గొన్నారు



## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి: ఏబీవీపీ

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 26 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి భీమగోని చరణ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థలను తీవ్ర ఇబ్బందులకు గురుచేస్తున్నాయని ఆరోపించారు. అప్పులు తెచ్చి మేము విద్యాసంస్థలను నడపలేమని పరీక్షలు బాయ్‌కాట్ చేస్తున్నాయని, మరోపక్క విద్యార్థుల నుంచి పెండింగ్ ఫీజులను బలవంతగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి స్పందన లేకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా వ్యవహరించిన కారణంగానే విద్యార్థుల ఆగ్రహానికి గురై గద్ద దిగాల్సిన పరిస్థితి వచ్చింది ప్రజలు కూడా విద్యా వ్యతిరేక ప్రభుత్వాన్ని అరికట్టి మీకు పగ్గాలు అప్పగించారనే విషయాన్ని గుర్తుంచుకొని విద్యార్థుల పట్ల వారి యొక్క భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యం వీడి ప్రస్తుతం రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పైచదువులకు పోవాలంటే సర్టిఫికెట్ల కోసం కళాశాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కొన్ని కళాశాలలు కూడా విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులను వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బకాయిలు విడుదల చేయాలని లేకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరు ఉపాధ్యక్షులు రాహుల్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, రాజేష్ , రామ్ చరణ్ పాల్గొన్నారు

## ఘనంగా బీపీ మండల్ 107వ జయంతి వేడుకలు




వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 26 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి B. P. మండల్ 107వ జయంతి కార్యక్రమం బి ఎస్ పి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. 1978 సంవత్సరం లో జనతాదళ్ పార్టీ మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ హయాంలో బీహార్ మాజీ B. P.. బీపీ మండల్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీసీ సమస్యలపై కమిటీ వేయడం జరిగింది. ఇట్టి కమిటీ రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తం గా తిరిగి BC సామాజిక వర్గం,3800, ఉప కులాలకు సంబంధించిన సమస్యల విషయమై 40 అంశాలతో కూడిన నివేదిక ఇవ్వడం జరిగింది. B. P. మండల్ నివేదికను పరిశీలించి మాజీ ప్రధానమంత్రి V.P. సింగ్ సంకీర్ణ ప్రభుత్వంలో ఉద్యోగ, విద్య రంగంలో దేశవ్యాప్తంగా 27% రిజర్వేషన్ల బిల్లు తీసుకుని రావడం జరిగింది. ఇంకా నివేదికలోని 39 అంశాలు పెండింగ్ లోనే ఇప్పటికీ ఉన్నాయి. బీసీలకు వ్యతిరేకంగా మండల్ కమిషన్కు వ్యతిరేకంగా బిజెపి పార్టీ ఎల్. కె. అద్వానీ అధ్యక్షతన దేశవ్యాప్త కమండల్ రథయాత్ర నిర్వహించడం జరిగింది. గత 47, సంవత్సరాలుగా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చట్టసభలలో BCలకు రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటున్నాయి. బీసీలకు జనతాదళ్ సంకీర్ణ ప్రభుత్వంలోనే శరత్ పవార్, లల్లూ ప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్, కాన్సిరాం, నాయకులు విద్య, ఉపాధి రంగాలలో బిల్లు తేవడానికి ముఖ్య కారకులుగా బీసీలు గుర్తించవలసిన అవసరం ఉన్నదని తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు మారెపల్లి సుధాకర్, ఎలగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, మొగిలి పాక శ్రీను, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్దే మా లక్ష్యం

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వాయిస్ టుడే ఆగస్టు 25(మాడుగుల పల్లి ): గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతుందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాములపాడు గ్రామంలో పనుల జాతరలో భాగంగా 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనాన్ని,, 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్ర భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ ఉపేందర్, కళింగ రెడ్డి, ఎంపీడీవో స%శీ%హిత, ప్రత్యేక అధికారి మధు, సబ్బు హరికృష్ణ రెడ్డి మామిడి సైదులు తీగల సతీష్ కునుకుంట్ల, మాంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

మాడులపల్లి ఆగస్టు 25 వాయిస్ టుడే ): మాడుగులపల్లి మండల కేంద్రం లో నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాడుగులపల్లి బస్టాండ్ వద్ద టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందిమల్ల నరేందర్ రెడ్డి వెన్న శ్రవణ్ కుమార్ రెడ్డి నేలపట్ల లక్ష్మయ్య మల్లెపల్లి ఎంకన్న జూకూరి స్టాలిన్ అలుగువెల్లి మాధవరెడ్డి నకిరేకంటి నరేష్ మేడం అంజయ్య దాసరి నాగరాజు పుల్లెంల సర్వయ్య మద్దెల వెంకన్న దర్శనం అశోక్ జగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మండల స్థాయి ఎస్‌ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-25 వాయిస్ టుడే: మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు అట్టహాసంగా సోమవారం ప్రారంభమయ్యాయి. సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, డివైస్ ఓ సురేష్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ తో కలిసి ప్రారంభించారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 69వ సుల్తానాబాద్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హాజరైన అతిథులు మాట్లాడుతూ, క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమై ఉల్లాసంగా ఉ ండడమే గాక ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడలతోనే విద్యార్థిని విద్యార్థులకు ఉజ్జల భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డివైస్ ఓ అక్కపాక సురేష్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కే లక్ష్మణ్, సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య, పెద్దపల్లి జిల్లా ట్రస్మా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానా బాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, పి ఈ టి లు, పీడీలు పాల్గొన్నారు.

## వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం




కరీంనగర్, ఆగస్టు 25(వాయిస్ టుడే): వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాంని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. మనోహర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యొక్క ద్వేయాలు మరియు ఎన్ఎస్ఎస్ యాక్టివిటీస్ ని విద్యార్థులకు వివరించడం, ముఖ్యంగా బ్లడ్ డొనేషన్, ప్లాంటేషన్, డిజాస్టర్ రిలీఫ్,మరియు సోషల్ సర్వీస్ క్యాంప్స్ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా సామాజిక స్పృహని అలవర్చుకొని తనవంతుగా సమాజానికి సేవ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఒక నిచ్చెన లాగా ఉపయోగపడుతుందని అందుకని ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్,బీ మహేష్ ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పూర్వపు ప్రోగ్రాం అధికారి డాక్టర్ గోపికృష్ణ,విభాగధిపతులు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై పీసీసీ చీఫ్‌వి మతి లేని వ్యాఖ్యలు

**ఓట్ చోరీతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందా..?**

**పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి...**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



తిమ్మాపూర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీపై, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మతి లేకుండా మాట్లాడుతున్నారని, ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగాఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.బిజెపి,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసిస్తూ బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ మహేష్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందన్నారు. అందుకే బిజెపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఓట్ చోరీతో 8 పార్లమెంటు సీట్లు తెలంగాణలో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచి అధికారంలోకి వచ్చిందా అనే విషయంపై మహేష్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని,ఓట్ చోరీ జరిగితే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే 8 పార్లమెంట్ సీట్లు బిజెపి ఎందుకు వస్తాయని ఘాటుగా విమర్శించారు. ప్రజల కోసం,హిందుత్వం కోసం, దేశం కోసం, దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది , కొట్లాడుతుంది.వీటి కోసం బీజేపీ పనిచేస్తే మహేష్ గౌడ్ దురంకారంతో మాట్లాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు.దేవుడు పేరు చెప్పిబిజెపి ఓట్లను బిచ్చమడుకుంటుందని మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజలు బిజెపిని అక్కున చేర్చుకున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశం ఎవరి పాలనలో భద్రంగా ఉంటుందదనే విషయం ప్రజలకు స్పష్టం గా అర్థమైందని,అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి (ఎన్డీఏ) సర్కార్అధికారంలోకి వచ్చిందని తెలిపారు.55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ ను ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని , దీంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అయిందన్నారు.ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 20 నెలలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని,గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు చేసిన మోసం, గారడి అర్థమైందని , నేడు అ కాంగ్రెస్ పై తిరగబడే స్థితి వచ్చిందన్నారు.. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక, బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు.కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ,వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్కు ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీతో ఆయన గెలుపొందారని తెలిపారు. అలాంటి గెలుపును,కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు.మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగాడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్,బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, అన్నాడి రమణారెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, సుద్దాల సతీష్, బుడిగె మహేష్ గౌడ్, కామెర వినయ్, కామర పవన్ పాల్గొన్నారు

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్**

**గణపతి మండప నిర్వాహక సభ్యులతో సమావేశం-**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 25: బోయినపల్లి మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ బోయినపల్లి మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో సోమవారం గణేష్ మండప నిర్వాహకుల తో సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు.

గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . పోలీసుల ఆధ్వర్యంలో నిరంతర నిఘా ఉంటుందన్నారు.

నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు.

మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదని అన్నారు. అలాగే బలవంతపు చందాలు తీసుకోరాదన్నారు.

గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలనీ

ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదనీ

తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.

విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి.

కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.

సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.

గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో ఎస్ ఐ రమకాంత్ , గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం: ఎబివిపి కరీంనగర్ శాఖ




కరీంనగర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అలాగే గురుకులల్లో, సాంఘిక సంక్షేమ హాస్టల్లో మౌళిక వసతులను మెరుగుపరచాలని (ఏబీవీపీ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను గత రాష్ట్ర ప్రభుత్వం విస్మరించింది. పూర్తిగా విద్యా రంగాన్ని తుంగలో తొక్కింది ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యార్థులను,విద్యారంగాన్ని పట్టించుకోక పోగా విద్యార్థులను విద్యాభ్యాసానికి దూరం చేసే కుట్ర చేస్తున్నది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8700 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లు పెండింగ్ లో ఉన్నాయి అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతూ విద్యార్థులు చనిపోతూ ఉన్న కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు.సంక్షేమ హాస్టల్ లో మౌలిక వసతులు సారిగ్గ లేని కారణంగా పేద విద్యార్థులు విద్యలో మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇంటర్ డిగ్రీ పూర్తయిన తర్వాత ఉన్నత చదువులకు వెళ్లాలంటే ఫీజు కట్టలేదని ప్రభుత్వం కళాశాలలో సైతం ఫీజులు కట్టాలని డిమాండ్ చేస్తున్న వైనం చేస్తున్నాం అయినప్పటికీ రాష్ట్రంలో ఉన్న మంత్రులు ముఖ్యమంత్రి స్పందించకపోవడం విద్య పట్ల విద్యార్థుల మీద ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుంది అని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు ముద్ర వీడి విద్యార్థులను విద్యారంగాన్ని పట్టించుకోవాలని వారు తెలియజేశారు సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన వసతి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తప్పకుండా ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి వంశీ, జోనల్ ఇన్చార్జులు విష్ణు ప్రదీప్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్, పీసీసీ చీఫ్

కరీంనగర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఆదివారం పరామర్శించారు. ఐదు రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే.కరీంనగర్ లోని వాల్మీకి నగర్ లో గల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించనున్న జనహిత కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, రాష్ట్ర రవాణా రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,ఎమ్మెల్సీ భాను ప్రసాద్,మెన్నేని రోహిత్ రావు తోపాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే సత్యనారాయణను పరామర్శించిన వారి లో ఉన్నారు.అంతకు ముందు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్,హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు కొండూరి రవీందర్ రావు పరామర్శించారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కరీంనగర్ బిజెపి శ్రేణులు.



మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం: కరీంనగర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): బిజెపి పార్టీపై, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి కరీంనగర్ అసెంబ్లీ నేతలు భగ్గుమన్నారు.మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ,ఖండిస్తూ కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు మాట్లాడుతూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మతి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.ఓట్ చోరీతో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో తెలంగాణలో గెలిచిందా అని ప్రశ్నించారు,ఓట్ చోరీ జరిగితే 17 స్థానాలకు గాను తెలంగాణలోబీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎందుకు వస్తాయన్నారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం, దేశం కోసం, దేవుళ్ళ కోసం బిజెపి బరాబర్ ఆలోచన చేస్తుంది, కొట్లాడుతుందన్నారు.అలాంటి బిజెపిపై మహేష్ గౌడ్ అర్థరహిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బిజెపి పనితీరు ,ఆలోచన విధానం దేశ ప్రజలకు అర్థమైంది కాబట్టి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ విధానం ప్రజలకు అర్థమైంది కాబట్టి ఆ పార్టీని ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని,దేశంలో ఆ పార్టీ అడ్రస్సును దేశవ్యాప్తంగా గల్లంతు చేశారన్నారు. ముఖ్యంగా ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని, ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడే స్థితులు నేడు రాష్ట్రంలో వచ్చాయన్నారు.అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ నాటకాలు మొదలుపెట్టిందని మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక , బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్ మెండుగా ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీతో గెలుపొందారని తెలిపారు.అలాంటి గెలుపును , కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు.మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో అసెంబ్లీ కన్వీనర్ దూబాలా శ్రీనివాస్,సునీల్ రావు, గుగ్గిళ్లపు రమేష్,కార్పొరేటర్ ప్రవీణ్,రాపర్తి ప్రసాద్,వాసుదేవ రెడ్డి,వాసాల రమేష్ తణుకు సాయికృష్ణ నాంపల్లి శ్రీనివాస్, అవుదుర్తి శ్రీనివాస్,ఉప్పరిపల్లి శ్రీనివాస్,అక్షయ్, గాయత్రి పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో జయశీల

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 25: రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాల్లో వినాయక చవితి,మిలాద్ ఉన్-నబి పండుగలను శాంతియుతంగా, మత సామరస్యంతో నిర్వహించేందుకు మండల స్థాయిలో అధికారుల సమీక్షా సమావేశాన్ని ఎంపీడీఓ భీమా జయశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్,రెవెన్యూ శాఖ,పోలీసు శాఖ,విద్యుత్ శాఖల అధికారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు పండుగల సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా శాంతి భద్రత,విద్యుత్ సరఫరా,రహదారి పరిశుభ్రత, శానిటేషన్ వంటి అంశాలపై సమన్వయం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మండల డిప్యూటీ తహసీల్దార్ ఎన్. భూపేష్, హెడ్ కానిస్టేబుల్ పి. ప్రకాష్,సంబంధిత వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న బి. టెక్ విద్యార్థిని శ్రీజ

### అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఆగస్టు 25(వాయిస్ టుడే): 2020 వ సంవత్సరంలో శ్రీజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలకుంట,జోగులాంబ గద్వాల లో 9వ తరగతి చదువుతున్నప్పుడు మొక్కలు పెంచడానికి ఉపయోగించే సింగిల్ యూస్ పాలిథిన్ కవర్లకు బదులుగా వేరుశనగ పొట్టుతో బయోపాట్ లను శ్రీజ గ్రీన్ గెలాక్సీ అనే అంకుర పరిశ్రమ ద్వారా తయారు చేస్తుంది.ప్రస్తుతం శ్రీజ బి. టెక్ రెండవ సంవత్సరం హైదరాబాద్ లోని ఆర్ బి ఆర్ వి ఐ టీ ఎచ్ కాలేజీలో చదువుతూ అదే అంకుర పరిశ్రమ ద్వారా వేరుశనగ పొట్టుతో పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రతి రోజు వంద వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నట్టు తెలిపింది. ప్రస్తుతం వేరుశనగ పొట్టుతో బయోపాట్,టీ కప్, వినాయక ప్రతిమలను తయారు చేస్తున్న శ్రీజ,ప్రభుత్వం సహకారం అందిస్తే ఇంకా ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి చేస్తూ ప్లేట్లు, ప్రో ట్రేస్ కూడా తయారు చేయనున్నట్లు తెలిపింది.దేశమంతటా సుమారు 20 కోట్ల వినాయక విగ్రహాలలో కేవలం 1 కోటి మాత్రమే పర్యావరణ హితమైన విగ్రహాలు తయారు చేస్తున్నారు.ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ తో తయారు చేస్తున్న విగ్రహాలతో నీటి కాలుష్యం ఏర్పడి జలరాశులకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి.నా ఈ ప్రయత్నం ద్వారా పర్యావరణానికి మేలు చేసినవారము అవుతాము అన్నారు.



## కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దగ్ధం

### ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిజెపి వ్యవహారం

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

కరీంనగర్, ఆగస్టు 25(వాయిస్ టుడే): 42 శాతం బీసీలకు రిజర్వేషన్ విషయంలో వోట్ చోరీ విషయంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ బిజెపి గూండాలతో పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. జనహిత పాదయాత్ర సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం గంగాధర కూడలి వద్ద జరిగిన బహిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంగా 42 శాతం బిసి రిజర్వేషన్ విషయంలో కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వోట్ చోరీ విషయంలో కూడా అదే వైఖరి వ్యక్తం చేస్తున్నారని దేవుళ్లను పూజిస్తాం ప్రజలకిచ్చిన మాట నెరవేర్చుతాం కానీ బిజెపి నాయకులకు ఎన్నికలు వచ్చాయంటేనే దేవుళ్లు గుర్తొస్తారని అన్నారని వాస్తవం మాట్లాడితే తట్టుకోలేక బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేశారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. బిజెపి నాయకుల వైఖరిని ఖండిస్తూ బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మను దగ్ధం చేశామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్ దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్ వంగల విద్యా సాగర్,నెల్లి నరేష్,షభానా మహమ్మద్,పెద్దిగారి తిరుపతి,ముల్కల కవిత,గంగుల దిలీప్,కుర్ర పోచయ్య,యనమల మంజుల,జ్యోతి రెడ్డి,అస్తపురం తిరుమల,కీర్తి కుమార్, అష్రఫ్, ఫహద్,జూపాక సుదర్శన్,బుర్ర నాగరాజు,మహమ్మద్ భారీ,మాసుం ఖాన్,బషీర్,విష్ణు వర్ధన్, ఆంజనేయులు,సాయిరాం,యోన పాల్గొన్నారు.

## విద్యార్థులు 100 శాతం హాజరు ఉండాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శన



కరీంనగర్, ఆగస్టు 25(వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం మంది విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల బాలికలు తయారు చేసిన మట్టి గణపతులను పరిశీలించి అభినందించారు. అనంతరం 8వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అప్పటికే తరగతిలో ఉపాధ్యాయుడు ఫిజికల్ సైన్స్ బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి హాజరు పెంచాలన్నారు. మానకొండూర్‌లోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడారు.ఈ నెలలో బోధిస్తున్న అంశాలు,సిలబస్ గురించి ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఫిజియోథెరపిస్టు,స్పీచ్ థెరపీ సేవలను క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్,ఎం ఈ ఓ మధుసూదనాచారి, ఎంపీడీవో వరలక్ష్మి,భవిత సెంటర్ ఇంచార్జి జ్యోతి, కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

## టిఎల్ఎం మేళాతో గుణాత్మకవిద్య సాధ్యం

### మండల విద్యాశాఖ అధికారి ఎం బుచ్చయ్య



తొర్రూరు, ఆగస్ట్ 25 వాయిస్ టుడే : టీఎల్ఎం మేళాతో గుణాత్మక విద్య సాధ్యమని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టీ ఎల్ ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్) మేళా నిర్వ హించారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు సులువుగా బోధించేందుకు ఉపాధ్యాయులు కృత్యాలను రూపొందించారు. 103 ఎగ్జిబిట్లు మేళాలో ప్రదర్శించారు. 10 ఉత్తమ బోధనోపకరణాలను జిల్లా స్థాయి టి ఎల్ ఎం మేళాకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. బోధనోపకరణాలతో విద్యార్థులకు బోధిస్తే మర్చిపోయా అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడంలో భాగంగా టీ ఎల్ ఎం మేళాను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, గెజిటెడ్ హెచ్ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, తండా ప్రభాకర్, రిసోర్స్ పర్సన్ లు దర్గా హుస్సేన్, బాలు నాయక్, యాకయ్య, ముత్తిలింగం, అశోక్ కుమార్, సంధ్య, కృష్ణ, రవీందర్, శ్రీకాంత్, ప్రవీణ్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓబీసీల ఆరాధ్యుడు బీపీ మండల్

### బీపీ మండల్ ఆశయాలను సాధించాలి: సుందర్ రాజ్ యాదవ్

హనుమకొండ, వాయిస్ టుడే: వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్(బీపీ మండల్) అని కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సోమవారం బీపీ మండల్ జయంతి సందర్భంగా 'ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్' హనుమకొండ ఆధ్వర్యంలో మాస్టర్ జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ హాజరై మాట్లాడుతూ 80వ దశకంలోనే బీపీ మండల్ బీసీలు ఉన్నతంగా ఎదగడానికి సుమారు 40 ప్రతిపాదనలను తన కమిషన్ ద్వారా సమర్పించారని.. కానీ వాటిలో కేవలం ఒకటి మాత్రమే అమలులోకి వచ్చిందని తెలిపారు. మొదటి నుంచి కూడా బీసీలకు న్యాయం జరగడం లేదని, కాబట్టి బీసీలందరూ రాజకీయాలకు, కులాలకు అతీతంగా ఏకమై తమ జాతి గౌరవాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో మహిళలు, యువత భాగస్వామ్యం కావాలని కోరారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కత్తి వెంకట స్వామి మండల్ సేవలను, వారి కృషిని వివరించారు. కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు చిర్రా రాజు, బోనగని యాదగిరి గౌడ్, డాక్టర్ విజయలక్ష్మి, తాడిశెట్టి క్రాంతి కుమార్, వాడ్నాల నరేందర్, పాక ఓం ప్రకాష్, మౌనిక తదితరులు మండల్ సేవలను స్మరించుకొని, బీసీల ఉన్నతికి అవసరమైన మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అధ్యక్షత వహించగా వొడితెల రాము కార్యక్రమం ముగింపు నివేదికను అందించారు.



## అయ్యంగార్ బేకరీ దారుణం

### కాలం చెల్లిన బూజుపట్టిన కేకుల విక్రయం నలుగురికి అస్వస్థత

తొర్రూరు, ఆగస్ట్ 25 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ కేంద్రంలోని బెంగళూరు అయ్యంగార్ బేకరీలో కాలం చెల్లిపోయిన బూజు పట్టిన కేకులను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన సంఘటన సోమవారం కలకలం రేపింది. బేకరీలో కొనుగోలు చేసిన కేకులు తినడంతో నలుగురు వ్యక్తులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.బేకరీలో పదార్థాల తయారీ, వాడే ముడి సరుకు, సిబ్బంది శుభ్రత వంటి కనీస జాగ్రత్తలు పాటించకపోవడమే ఈ ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన ప్రజలు ఎప్పుడైనా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి లాభాల కోసం నాసిరకమైన పదార్థాలు అమ్మే బేకరీ నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగం వెంటనే బేకరీలో తనిఖీలు చేసి, కాలంచెల్లిన పదార్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



జనహిత పాదయాత్రలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల లోని బాలుర వసతి గృహంలో శ్రమదానం కార్యక్రమంలో ఏ ఐసిసి ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కుమారి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్న పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

## గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో జయశీల



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 25: రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాల్లో వినాయక చవితి,మిలాద్ ఉన్-నబి పండుగలను శాంతియుతంగా, మత సామరస్యంతో నిర్వహించేందుకు మండల స్థాయిలో అధికారుల సమీక్షా సమావేశాన్ని ఎంపీడీఓ భీమా జయశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్,రెవెన్యూ శాఖ,పోలీసు శాఖ,విద్యుత్ శాఖల అధికారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు పండుగల సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా శాంతి భద్రత,విద్యుత్ సరఫరా,రహదారి పరిశుభ్రత, శానిటేషన్ వంటి అంశాలపై సమన్వయం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మండల డిప్యూటీ తహసీల్దార్ ఎన్. భూపేష్, హెడ్ కానిస్టేబుల్ పి. ప్రకాష్,సంబంధిత వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరంగల్ బస్ స్టాండ్ నుండి కాకతీయ టెక్స్టైల్ పార్క్‌కు బస్ సర్వీస్

### కలెక్టర్ సత్య శారదతో కలసి ప్రారంభించిన ఏమ్మెల్యే రేవూరి



వరంగల్ ( వాయిస్ టుడే ) 25 ఆగస్టు : వరంగల్ బస్ స్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు నూతన ఆర్ టి సి బస్ సేవల ను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ బస్ స్టాండ్ నుండి ఈ బస్ వయా ఊకల్ హవేలీ, కోనేమాకుల,ధర్మారం,జాన్ పీర్, మీదుగా వెళ్తుందని అన్నారు. టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుంది అన్నారు.

ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కేవలం పరిశ్రమల స్థాపనతో మాత్రమే కాదని, కార్మికుల సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలని, కార్మికులు ముఖ్యంగా మహిళల ఇబ్బందులు కలుగకుండా, సమయానికి తమ ఉద్యోగ స్థానాలకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. కార్మికుల పనివేళల ప్రకారం బస్సు నడపాలని కోరారు. యంగ్ వన్, గణేశా కంపెనీ ప్రతినిధులు కూడా కృషి చేశారని అన్నారు. త్వరలో మరిన్ని ప్రాంతాల నుండి కెఎం టిపి కు బస్సు సేవలు కల్పిస్తామని అన్నారు. కొత్త ఆర్టీసీ బస్సు సేవలు రోజు ఉదయం, సాయంత్రం వరంగల్ నుండి కెఎంటిపి వరకు, కెఎం టిపి నుండి వరంగల్ బస్టేషన్ వరకు నడుపబడుతుందని అన్నారు. తద్వారా అనేకమంది కార్మికులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. కార్మికులు ఈ కొత్త సదుపాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐడిసి జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి నాయక్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, యంగ్ వన్, గణేశా మేనేజర్ లు కృష్ణమూర్తి, ఎంవి రెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలనే పూజించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### -అధికారులకు మట్టి గణపతుల పంపిణీ చేసిన కలెక్టర్

### -మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ను ఆవిష్కరణ.

వరంగల్( వాయిస్ టుడే) ఆగస్టు 25 :నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్లో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్‌ను ఆవిష్కరించి, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాపులు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. తెలంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రెండు వేల మట్టి గణపతులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో భర్తను అరెస్టు చేసిన పోలీస్‌లు

## పెళ్లయిన మూడు నెలలకే దారుణ హత్య



వరంగల్ ( వాయిస్ టుడే) ఆగష్టు 25 : వరంగల్ నగరంలో దారుణం చోటుచేసుకుంది పెళ్లయిన మూడు నెలలకె అదనపు కట్నం భార్యను భర్త హత్య చేసిన సంఘటన కోసం చోటుచేసుకుంది. నిందితుని అరెస్టు చేసిన మట్టెవాడ పోలీసులు సంఘటనకు సంబంధించిన వివరాలను పత్రికా ప్రకటనలో వెల్లడించారు. కేసు వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం దిర్శన పల్లి కీ చెందిన బాదావత్ అశోక్ కూతురు గౌతమి కి మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, బాల్య తండా గ్రామానికి చెందిన బానోతు గణేష్ అనే వ్యక్తికి ఇచ్చి 2025 సంవత్సరము మే నెలలో పెండ్లి చేయడం జరిగింది. పెండ్లి సమయంలో బాదావత్ అశోక్ కట్న కానుకల క్రింద గణేష్ కు 2.5 లక్షల నగదు అలాగే బంగారు చైన్, ఉంగరం సుమారు రెండు తులాలు పెట్టి, అతని తల్లికి సుమారు ఒక తులం గల బంగారు ఆకుల పూస్తే చేయించడు.

కూతురు కి సుమారు15 తులాల బంగారు ఆభరణాలు చేయించి, తన పేరు మీద గల 150 గజాల స్థలాన్ని కూడా తొందరలోనే తన అల్లుడైన బానోతు గణేష్ పేరు మీద చేపిస్తానని అన్నాడు. అయితే బానోతు గణేష్ భార్య గౌతమిని పెళ్లి జరిగిన నెల వరకు బాగానే చూసుకొని ఆ తర్వాత నుండి ఆటో కొనడానికి అదనపు కట్నం కావాలని భార్యని మానసికంగా మరియు శారీరకంగా హింసించగా బాదావత్ అశోక్ తన అల్లుడు బానోతు గణేష్ కి లక్ష రూపాయలు ఇవ్వగా, అట్టి డబ్బులతో ఫైనాన్స్ లో ఆటోను కొనుగోలు చేసి గత జూలై నెల నుండి వరంగల్, హంటర్ రోడ్డు లోని సాయి నగర్ తన భార్యతో నివాసం ఉంటూ ఆటో నడపగా వచ్చిన డబ్బులు తన అవసరాలకు మరియు జల్సా లకు సరిపోవడం లేదని, మరల తన భార్య అయిన గౌతమిని ఇబ్బందులకు గురి చేస్తుండగా బాదావత్ అశోక్ మరల ఒక లక్ష రూపాయలు తన అల్లుడు గణేష్ కి ఇవ్వగా ఆ డబ్బులతో అతను మేకలను కొని అతని స్వగ్రామంలో అతని తండ్రికి అప్పచెప్పినాడు.

ఆ తర్వాత నుండి కూడా సదరు గణేష్ తన భార్య అయిన గౌతమితో సరిగా కాపురం చేయకుండా పదవ తరగతిలో తన క్లాస్మేట్ అయిన అంజలితో గల పరిచయంతో ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొని దానికి గాను అడ్డుగా ఉన్న తన భార్యను చంపాలని పథకం ప్రకారం గత నెల నుండి తన మామ అశోక్ తనకు ఇస్తానన్న 150 గజాల భూమిని ఇంకను తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వలేదని కోపంతో గౌతమిని మానసికంగా, శారీరకంగా హింసిస్తూ ఉండగా పెద్దమనుషులైనా బాదావత్ రమేష్, భూక్య కృష్ణ ల సమక్షంలో పంచాయతీ కూడా జరిగినవి. అయినా కూడా బానోతు గణేష్ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకపోగా ఇంకనూ అదనపు కట్నం తీసుకురమ్మని గౌతమి హింసిస్తూ ఆదివారం రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో గౌతమి నిద్రలో ఉండగా నిందితుడు గణేష్ బెడ్ షీట్ తో ఆమె ముఖానికి బిగించి, ఊపిరి ఆడకుండా చేసి అమానుషంగా చంపడం జరిగినది. ఆ తర్వాత సదరు నిందితుడు తనకు ఏమీ తెలియనట్టుగా గౌతమి పిలిచినా పలకడం లేదంటూ తన పెద్దమ్మ కొడుకు అయిన కుమార్ కి చెప్పగా కుమార అతని భార్య వచ్చి చూసి గౌతమిని లేపిన కూడా లేవకపోవడంతో 108 ద్వారా ఎం.జి.ఎం ఆసుపత్రిలో తీసుకువెళ్లగా డాక్టర్ పరీక్షించి చనిపోయినదని నిర్ధారించగా, నిందితుడు గణేష్ అప్పటినుండి తప్పించుకొని తిరుగుతున్న సమయంలో సోమవారం వరంగల్ రైల్వే స్టేషన్ కు వెళుతూ మార్గమధ్యలో వరంగల్ చౌరస్తా వద్దకు రాగా మట్టెవాడ పోలీస్‌లు పట్టుకోవడం జరిగింది. నిందితుడు బానోతు గణేష్ ను గౌరవ కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరుగుతుందనీ ఎసిపి శుభం ప్రకాష్ తెలిపారు. ఈ కేసులో నిందుతుడు బానోతు గణేష్ ను 24 గంటల్లోనే పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన ఎన్. కరుణాకర్ ఇన్స్పెక్టర్, ఎస్. శివ కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, రాజేందర్ హెడ్ కానిస్టేబుల్, రామ్ కుమార్ మరియు విజయ్ కానిస్టేబుల్ లను ఏఎస్పీ, అభినందించినారు.



## ఆక్రమణలు తొలగించాలి: తుమ్మల

దమ్మపేట: అశ్వారావుపేట, దమ్మపేట పట్టణాల్లో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను వెంటనే తొలగించాలని సీఐ నాగరాజు, ఎస్సై సాయికిశోర్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. గండుగులపల్లిలో వారితో మాట్లాడారు. రెండు చోట్ల డివైడర్లకు ఇవతలి వైపు దుకాణాలు ఉండకూడదన్నారు. దుకాణదారుల చర్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన పలువురి నుంచి వినతులు స్వీకరించారు. సత్తుపల్లిలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను మంత్రికి నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో చల్లగుళ్ల నరసింహారావు, మొగళ్లపు చెన్నకేశవులు, పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, కేవీ సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్, ఎర్రా వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఎంఎంటీఎస్‌కు.. రాష్ట్ర ప్రభుత్వ సహకారం



హైదరాబాద్ : ఘట్‌కేసర్ నుంచి చేపడుతున్న యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టుకు భూసేకరణ సహా అన్నిరకాల సహకారాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ద.మ.రైల్వే సంజయ్‌కుమార్ శ్రీవాస్తవకు స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా పరిధిలో అవసరమైన 26 ఎకరాల భూసేకరణకు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారని..ఈ ప్రాజెక్టును 2027 డిసెంబరు వరకు పూర్తిచేసేలా కార్యాచరణ చేపట్టాలని ఎంపీ కోరారు. యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టును ఘట్‌కేసర్-రాయగిరి వరకు మంజూరు చేయగా..టెర్మినల్ అవసరం నేపథ్యంలో రాయగిరి తర్వాత వచ్చే వంగపల్లి వరకు విస్తరించేందుకు రైల్వేశాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది. రైలు నిలయంలో సోమవారం జరిగిన ద.మ.రైల్వే జీఎం, ఎంపీ చామల సమావేశంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. రైలునిలయం నుంచి మేడ్చల్ కలెక్టర్‌తో మాట్లాడారు. యాదాద్రి జిల్లా కలెక్టర్‌తోనూ మాట్లాడాలని రైల్వే శాఖ నిర్ణయించింది. యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.650 కోట్లు. ఘట్‌కేసర్ నుంచి రాయగిరి-వంగపల్లి మార్గంలో ప్రస్తుతం రెండు లైన్ల రైల్వేట్రాక్ ఉండగా..ఎంఎంటీఎస్‌తో మూడో లైను వస్తుంది. యాదిగిరిగుట్ట వెళ్లే భక్తులకు అతి చవక ప్రయాణం అందుబాటులోకి వస్తుంది. భువనగిరి నుంచి నిత్యం హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు ఈ ప్రాజెక్టుతో ప్రయోజనం ఉంటుంది.



# అశ్వారావుపేటలో ఉద్రిక్తత

అశ్వారావుపేట : అశ్వారావుపేట పట్టణంలో లక్ష్మీప్రసన్న(33) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. తిండి పెట్టకుండా గృహ నిర్బంధం చేసి ఎముకల గూడుగా మార్చి చంపారని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం కల్లూరు మండలం విశ్వానాథపురం నుంచి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్దఎత్తున అశ్వారావుపేట తరలి వచ్చారు. లక్ష్మీప్రసన్న మృతదేహాన్ని రాజమండ్రి నుంచి పోస్టుమార్టం అనంతరం అశ్వారావుపేటకు అంబులెన్స్‌లో తీసుకొచ్చారు. బంధువులు వివేకానంద కూడలిలో వాహనాన్ని ఆపి అందులో ఉన్న భర్త నరేశ్‌బాబుపై దాడికి పాల్పడ్డారు.

థాణా ఎదుట ఆందోళన: అంబులెన్స్‌ను ఆపిన విషయం తెలుసుకున్న నరేశ్‌బాబు బావ శ్రీనివాసరావు పోలీసు స్టేషన్‌కు వెళ్లి వారికి సమాచారం ఇచ్చారు. ఘటన స్థలికి సైరన్ వేసుకుని వచ్చిన పోలీసు వాహనాన్ని నరేష్‌బాబు బావ దాసరి శ్రీనివాసరావు నడుపుతున్నాడని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు అతన్ని వాహనం నుంచి దించి దాడికి పాల్పడ్డారు. నిందితుడికి పోలీసు వాహనం ఎందుకు ఇచ్చారంటూ మృతురాలి బంధువులు సీఐ నాగరాజురెడ్డిని నిలదీశారు. అతను సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా వారు వినలేదు. నిందితులకు పోలీసులు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ అశ్వారావుపేట థాణా ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో 2 గంటల పాటు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. వారి డిమాండ్‌కు సీఐ ఒప్పుకోవడంతో ఆందోళన విరమించారు.

హత్య కేసు నమోదు: ఆందోళన విరమించిన బంధువులు మృతురాలి ఇంటివద్ద కారును ధ్వంసం చేశారు. పోలీసులతోపాటు స్థానికులు దాడిని అడ్డుకున్నారు. అంతకుముందు అక్కడకు వెళ్లిన కొందరు మహిళలు లక్ష్మీ ప్రసన్న అత్త, వదినలపై దాడి చేశారు. స్థానికుల సహకారంతో పోలీసులు లక్ష్మీ ప్రసన్న అంత్యక్రియలు పూర్తి చేశారు. నిందితులు నలుగురిపై హత్య కేసు నమోదు చేశామని, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నాగరాజురెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పోలీసు వాహనాన్ని నిందితుల్లో ఒకరు నడపలేదని, ఆత్మరక్షణ వాహనంలో దాక్కున్నట్లు సీఐ పేర్కొన్నారు.

### స్వగ్రామంలో విషాదఛాయలు..

కల్లూరు: లక్ష్మీ ప్రసన్న మరణంతో ఆమె పుట్టిల్లు విశ్వనాథపురంలో విషాదం అలుముకుంది. మరణ వార్త తెలిసి ఆమె కుటుంబ సభ్యులు బోరున విలపించారు. చిన్ననాటి నుంచి అందరితో కలిసిమెలిసి ఉండేదని గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు.



## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కలెక్టర్ చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ

హనుమకొండ, వాయిస్ టుడే: వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు, కాలుష్యానికి గురవుతాయాని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్యపరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## నవాబుపేట్‌లో టిఎల్‌ఎం మేళా విజయవంతం

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా ఆగస్టు 25 (జడ్చర్ల )నవాబుపేట్ మండలం కేంద్రంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో టిఎల్‌ఎం సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, హర లింగం, జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వం విద్యార్థులు పాఠశాలలో టిఎల్‌ఎం మేళ సమావేశం ఏర్పాటు చేసినందుకు విద్యార్థుల ప్రతిభ ఉపాధ్యాయుల కృషి విద్యార్థులపై ఆసక్తి చూపాలని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో మండల ఉద్యోగుల సంఘం సభ్యులుకాంప్లెక్స్ హెచ్‌ఎంలు దశరథ్ నాయక్,శ్రీకాంత్,చెన్నకిష్టయ్య,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘం నాయకులు యాదయ్య,రాములు,శ్రీనివాస్,సుధీర్,భూపతి సింగ్,గోపాల్ అయాజ్,నర్మద,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ మోహన్ బాబుకు సన్మానం

హుజూర్ నగర్ ఆగస్టు 25 ( వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన బండి మోహన్ బాబు నీ మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ వారితో పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా పట్టణంలో సరైనటువంటి సిసి కెమెరాలు లేకపోయేసరికి బైక్ లు మరియు ఇండ్లలో చోరీలు బాగా జరుగుతున్నాయని యువత గంజాయికి బానిసలుగా మారి పెడదారి పడుతున్నారని వీటన్నిటిపై దృష్టి పెట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ నాయకులు బలవంత్ సింగ్, రంగనాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నాణేలంటూ బురిడీ

### నలుగురి అరెస్టు.. పరారీలో ఐదుగురు

చివ్వెంల: పురాతన బంగారు నాణేలను తక్కువ ధరకు అమ్ముతామని ఓ వ్యాపారిని నమ్మించి రూ.20.10లక్షలు కాజేసిన వైనమిది. చివ్వెంల పోలీస్‌స్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ వివరాలు తెలిపారు.. సూర్యాపేట జిల్లా కేంద్రం దురాజ్‌పల్లి ఆవాసం తెల్లబండకాలనీకి చెందిన పసుపుల గణేశ్, ఓర్సు చంటి ఇద్దరూ దురాజ్‌పల్లి వద్ద హోటల్ నిర్వహిస్తున్న ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన నిమ్మనగోటి వెంకటేశ్వర్లుకు పాత పరిచయస్తులు. ఆ పరిచయాన్ని ఆసరా చేసుకొని తమ వద్ద పురాతన బంగారు నాణేలు ఉన్నాయని, వాటిని తక్కువ ధరకు అమ్ముతామని వెంకటేశ్వర్లుతో రూ.20 లక్షల వరకు బేరం కుదుర్చుకున్నారు. గణేశ్, చంటి మాటలు నమ్మిన వెంకటేశ్వర్లు ఈ నెల 10న రూ.5 లక్షలు బయానాగా ఇచ్చి మరుసటి రోజు మిగతా రూ.15 లక్షలు అప్పజెప్పాడు. నాణేలు ఇవ్వమని అడుగగా గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తమ వద్ద నుంచి నగదును దోచుకెళ్లారని, కోళ్లను కోసిన రక్తాన్ని పూసుకొని గాయాలైనట్లు వీడియో సందేశం పంపారు. మరోసారి బెదిరింపులకు పాల్పడి అదనంగా మరో రూ.పదివేలు ఫోన్‌పే ద్వారా రాబట్టుకున్నారు. మోసాన్ని గుర్తించిన వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై వి.మహేశ్వర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. 9 మందిపై కేసు నమోదు కాగా పసుపుల గణేశ్, ఓర్సు చంటి, ముద్దంగుల వెంకన్న, పసుపుల సత్యంలను అరెస్టు చేశారు. మిగతా ఐదుగురు పసుపుల నవీన్, ఓర్సు శ్రీను, ఓర్సు గోపమ్మ, పసుపుల లక్ష్మీ, ముద్దంగుల అంజలి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.